PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 31 శనివారం, ఆగస్టు 29 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ

## రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య



**హైదరాబాద్,**రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖరేవంత్ తో పాటు ఆయన అల్లుడు, మనవడికి రాఖీ కట్టిన సురేఖరాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు రేవంత్ కు ఉంటాయని వ్యాఖ్యతెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి సురేఖపై వేటు పడుతుందనే ప్రచారం జరుగుతున్న తరుణంలో, రాఖీ పండుగను పురస్కరించుకుని ఆమె నేరుగా సీఎం నివాసానికి వెళ్లడం విశేషం.డగ రోజున తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఒకటే చర్చ నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ రాఖీ కడతారా.. లేదా..? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణ కేబినెట్‌లో ఇద్దరంటే ఇద్దరే మహిళా మంత్రలున్నారు. ఒకరు సీతక్క.. మరొకరు సురేఖ. వీరిద్దరూ ఏటా రేవంత్ రెడ్డికి ఆత్మీయంగా రాఖీ కట్టేవారు. అయితే కూతురు కామెంట్స్ నేపథ్యంలో సమస్యల్లో చిక్కుకున్న కొండా సురేఖ ఈ సంవత్సరం సీఎంకు రాఖీ కట్టి, రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలుపుతారా.. అని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నా యి.కొన్ని రోజులుగా మంత్రి కొండా సురేఖ పేరు చెబితేనే కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోతున్న విషయం తెలిసిందే. సురేఖ కుమార్తె సుస్మిత ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఇలాంటి సమయంలో రేవంత్‌కు రాఖీ కట్టడానికి సురేఖ ముందుకొస్తారా..? అని ప్రశ్నలు వినబడుతున్నాయి. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కొండా సురేఖ ఎంతో ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన పండుగ రోజున ఎలాంటి రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినని, రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు, అండదండలు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే శక్తిని, ఆయురారోగ్యాలను ఆయనకు ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నట్లు సురేఖ తెలిపారు.

## భారత్-చైనా సరిహద్దు వివాదం



**న్యూ ఢిల్లీ :** భారత్, చైనా మధ్య జరుగుతున్న సరిహద్దు చర్చలు(ఎర్లీ హార్వెస్ట్) గురించి భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం కీలక విషయాలు వెల్లడించారు. ఈ చర్చల ద్వారా ఇరుదేశాలు సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన, సహేతుకమైన, న్యాయమైన రీతిలో పరిష్కరించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2005లో ఏర్పరుచుకున్న మార్గదర్శకాలు, నియమ, నిబంధల ప్రకారమే, ఈ చర్చలు ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.సరిహద్దులను గుర్తించే ప్రక్రియలో వీలైనంత త్వరగా మంచి ఫలితాలు సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించాయని రణధీర్ జైస్వాల్?చెప్పారు. ఇందుకోసం ఔవీజజ (సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం ఏర్పాటు చేసిన వర్కింగ్ మెజానిజం) పరిధిలోని సరిహద్దు గుర్తింపు

### ఈ చిన్నారిది లక్కీ హ్యాండ్ - డ్రా తీస్తే తమ కుటుంబానికే వచ్చిన

## ఇందిరమ్మ ఇంటి టోకెన్



**హైదరాబాద్ :**హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు నేడు లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికరమైన సన్నివేశం ఎదురైంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా ఆ చిన్నోడి కుటుంబాన్నే ఇల్లు వరించడం అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.చాలా అరుదు ఇలాంటి సన్నివేశాలు : పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మీ) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి చేసిన పోస్ట్?లో పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు, చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని ఆయన గుర్తుచే శారు. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారని ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్న ఒదున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించానని మంత్రి వీడియోను షేర్ చేశారు.నాలుగు రోజుల పాటు లక్కీ డ్రా : మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు హైదరాబాద్ లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తు న్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ లక్కీ డ్రా ప్రక్రియ కొనసాగుతుం దని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో భాగంగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

### యూరియా సరఫరాలో ఎలాంటి

## ఇబ్బందులు లేవు



**హైదరాబాద్, ఆగస్టు 28 :**

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాంత్రీకరణ సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో (శుక్రవారం) వ్యవసాయశాఖపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఎంప్యానెల్ సంస్థల జాబితాను హాకా అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.ఆ యాప్‌పై రైతులకు విస్తృ త అవగాహన కల్పించాలి..యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ యాప్ సమస్యలను.. అదే రోజే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులకూ సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాతలు యూరియాను అధికంగా వాడే పరిస్థితి మారాలని అన్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలని ఆదేశించారు. రైతులకు 2 నుంచి 3 రోజుల్లోనే ఆయిల్‌పామ్ మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలి..డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు మొక్కల సరఫరాలో ప్రాధాన్యం కల్పించాలని మంత్రి అన్నారు. లక్ష్యానికి సిద్ధం చేయాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటును ఆదేశిం చారు. 2600 రైతు వేదికలపై ఏర్పాటు చేయాలని సూచించారు. 2 నుంచి 3 నెలల్లో రైతు వేదికలపై సోలార్ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

### రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా

## గట్టిగా వాదించండి

- నీటిపారుదలశాఖ సమీక్షలో సీఎం దిశానిర్దేశం
- అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సుప్రీంకోర్టు, సీడబ్ల్యూసీ, కేఆర్‌ఎంబీలో వాదించాల్సిన అంశాలపై సమీక్ష
- మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని ఆదేశం



**హైదరాబాద్ :**అంతర్రాష్ట్ర జల వివాదాలపై వివిధ వేదికలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. సెప్టెంబరు 1న తుమ్మిడిహట్టిపై దిల్లీలో జరగనున్న అధికారుల భేటీ, సెప్టెంబరు 7న సీడబ్ల్యూసీ హైలెవెల్ కమిటీ సమావేశ ఎజెండాపై చర్చించినట్లు తెలుస్తోంది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర, ఏపీతో వివాదాలపై అధికారులు, న్యాయవాదులు తెలంగాణ వైఖరిని స్పష్టం చేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు, కేంద్ర జలవనరుల సంఘం, కృష్ణా, గోదావరి నదీ జలాల నిర్వహణ బోర్డుల్లో ఉన్న వివిధ కేసులపై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. కేసులు ఏ దశలో ఉన్నాయి?, ఇతర రాష్ట్రాల వాదనలేంటి?, తెలంగాణ ప్రయోజనాలు వంటి అంశాలపై సీఎం ఆరా తీసినట్లు సమాచారం. సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సమగ్ర విశ్లేషణతోనే

## నేరాల కట్టడి:

**హైదరాబాద్, ఆగస్టు 28**



: నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ( ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో (శుక్రవారం) డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు.ఇటీవల సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు.అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

### ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా

## బాధ్యతల స్వీకరణ



**అమరావతి,**జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యా దపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన సతీసమేతంగా ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా నాగబాబు దంపతులను సీఎం చంద్రబాబు సత్కరించి, నూతన బాధ్యతలకు గాను శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముం దు, మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగబాబు ఏపీ గ్రీన్ సొసై టీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య ఆయన తన అర్ధాంగి పద్మజతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పదవిని అలంకరించారు. ఈ పదవికి ప్రభుత్వం ఆయనకు క్యాబినెట్ హోదా కల్పించింది.2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతం అడవులు, చెట్లను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏపీ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా నాగబాబుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన నాగబాబుకు పీసీసీఎఫ్ పి.వి. చలపతి రావు, అదనపు పీసీసీఎఫ్ రాహుల్ పాండే సహా పలువురు అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని భావిస్తున్న

## తెలంగాణ ప్రజలు



**హైదరాబాద్, ఆగస్టు 28:**

తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాల ఓనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపా రు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ పోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు.మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు.

శనివారం,
ఆగస్టు 29 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

- సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి
- కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేద్దాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** అనుబంధాలకు ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ మన సమాజంలో విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెంలోని ఆయన నివాసంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల మహిళా బ్రహ్మకుమారీస్ సభ్యులు ఆయనను కలిసి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే ఈ పండుగ మానవ సంబంధాలను కుటుంబ విలువలను గుర్తుచేస్తుం దన్నారు. బాధ్యతల నిర్వహణలో ఎంత దూరంలో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే గొప్ప సంస్కృతి మన దేశంలో ఉందని పేర్కొన్నారు. సమాజంలో సోదర భావం, ఐక్యత వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. తనకు రాఖీ కట్టి ఆశీస్సులు అందించిన బ్రహ్మకుమారీస్ సభ్యులకు మహిళా సమాఖ్య నాయకురాళ్లకు కార్యకర్తలకు ఆయన ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# సింగభూపాలెంకు త్వరలో గోదావరి జలాలు

- సీతారామ ప్రాజెక్టు నీళ్లతో జిల్లా రైతాంగానికి సాగునీరు
- చెరువుకట్ట పటిష్టతకు రూ.5 కోట్లు మంజూరు
- టెండర్ల ప్రక్రియ పూర్తి త్వరలో పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సింగభూపాలెం చెరువుకు అతిత్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రానున్నాయని అందుకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సుజాతనగర్ మండల పరిధిలోని సింగభూపాలెం చెరువును శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు జలాలు స్థానిక రైతాంగానికి అందకుండా గతంలో అన్యాయం జరిగిందన్నారు. కొత్తగూడెంతో పాటు భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల సాగు అవసరాలకు ఈ నీటిని మళ్లించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపి గట్టిగా ఒత్తిడి తీసుకువచ్చామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు.



జూలూరుపాడు మండలం వినోభానగర్ మీదుగా మండలంలోని చెరువులన్నింటినీ నింపుతూ అక్కడి నుంచి పెద్దవాగు ద్వారా సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువుకు గోదావరి జలాలు చేరేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని వీటికి త్వరలోనే పూర్తిస్థాయి అనుమతులు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఇది సుజాతనగర్ పరిసర గ్రామాల రైతులకు ఎంతో ఊరట కలిగిసుందన్నారు. అలాగే కుంగుబాటుకు గురైన సింగభూపాలెం చెరువుకట్ట పునర్నిర్మాణానికి రక్షణ చర్యలకు రూ.5 కోట్లు మంజూరయ్యాయని ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే పనులు వేగవంతం చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని రైతాంగం సాగునీటికోసం పడుతున్న కష్టాలను గుర్తించి జిల్లా రైతాంగానికి ఉపయోగపడకుండా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించి ప్రభుత్వంతో కొట్లాడి సాగునీటిని సాదించుకోబోతున్నామని కూనంనేని స్పష్టం చేశారు.

కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్య దర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కమిషనర్ సుజాత, ఎంపిడివో భారతి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, అధికారులు కె.మహేశ్వరరావు, కె.చంద్రశేఖర్, శ్రావణి, స్థానిక నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వరరావు, ధర్మారావు, భూక్యా శ్రీని వాస్, పొదిలీ శ్రీనివాస్, మహేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# 50 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు

- క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి
- జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి
- శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రికొత్తగూడెం(విశాలజ్యోతి):** నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సీనియర్ క్రీడాకారులు కోచ్‌లతో సమగ్ర స్పోర్ట్స్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బృందావనం ప్రాంతం సమీపంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అథ్లెటిక్స్ ఫుట్‌బాల్ క్రికెట్ వాలీబాల్ కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన మైదానాలు కోచ్‌ల సహకారం మెరుగైన శిక్షణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కొత్తగూడెం పేరును నిలబెడతారని పేర్కొన్నారు. మైదానాల కొరత తీర్చి క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామారెడ్డి, వాసిరెడ్డి మురళీ, మహీ ధర్, పుట్టా శంకరయ్య, డాక్టర్ యుగేందర్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్, ప్రేమ్, బావు సింగ్, వై.వి.

వెంకటేశ్వరరావు, బాబ్జి, ఖాసీం, మాట పర్తి రమేష్, హనుమంతరావు, చల పతి, ఉద య్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన చిన్నారెడ్డి

**హైదరాబాద్ విశాలజ్యోతి:** తీవ్రమైన వెన్నెముక సమస్యతో బాధపడుతూ నిమ్స్ లో చేరిన మహిళ చికిత్స కోసం ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. ఐదు (5) లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) ని పేషంట్ పద్మమ్మ కుమారుడు రాజ శేఖర్ రెడ్డికి సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అందజేశారు. మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో శుక్రవారం జరిగిన 251 సీఎం ప్రజావాణి కార్యక్రమానికి నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెద్రి పాడ్ గ్రామానికి చెందిన అన్నసారం



పద్మమ్మ కుమారుడు రాజశేఖర్ రెడ్డి వచ్చి చిన్నారెడ్డికి సమస్యను వివరించి ఎల్‌ఓసి ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నిమ్స్ వైద్యులు ఇచ్చిన ఎస్టిమేషన్, రోగ వివరాలు అన్నీ కలిపి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపగా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇస్తూ సీఎం కార్యాలయం లేఖను నిమ్స్ డైరెక్టర్ కు డబ్బులు లేకుండా చికిత్స చేయాలని ఆదే శించారు. చికిత్స తర్వాత బిల్లులు సీఎం కార్యాలయానికి పంపాలని సూచించారు. ఇదంతా కొన్ని గంటల్లోనే చక చక జరి గిపోయింది. తమ సమస్యపై వెంటనే స్పందించి ఎల్‌ఓసి మంజూరు చేయించిన చిన్నారెడ్డికి పద్మమ్మ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

# ఎంజీఎం లో రోగులకి సౌకర్యాలు మెరుగుపరచాలి



- ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు

**వరంగల్, విశాలజ్యోతి:** ఎంజీఎం హాస్పిటల్ లో పేద రోగులకు అందించే వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు.ఎంజిఎం హాస్పిటల్ లో రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం పట్ల వివిధ వార్తా పత్రికలలో వచ్చిన కథనాలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువస్తూ హాస్పిటల్ లో రోగులకు మెరుగైన పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేసినారు.పిల్లల వార్డుతో సహా ఏ వార్డు లోను పూరిస్థాయిలో వైద్య సేవలు అందక రోగులు అవస్థలు పడుతున్న విషయాన్ని లేఖ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినారు.

ఉత్తర తెలంగాణలోని అతి పెద్ద హాస్పిటల్ అయిన ఎంజీఎం లో కూడా రోగులకు స్ట్రక్చర్ సదు పాయాన్ని కల్పించలేక పోతున్నారు అంటే పరి స్థితిని అర్థం చేసుకోవచ్చు.ఎంజీఎం హాస్పి టల్ లో రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని గతంలో అనేకసార్లు ఉద్య మాలు చేపట్టినా పరిస్థితులలో ఏమాత్రం మార్పు రాలేదని ఆవేదన వెలిబుచ్చా రు.వర ంగల్ కలెక్టర్ సత్య శారద ఇటీవల హాస్పిటల్ ని సంద ర్శించినా పరిస్థితిలో మార్పు రాలేదు అలాగే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా హాస్పిటల్ ని సందర్శించి రోగుల సమ స్యల ను తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినారు.

# శుభకార్యాల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న బీఆర్ గార్డెన్ లో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుమారుడి దోతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి హాజరై తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదించి, అతని భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీ అనుమాండ్ల తిరుపతి రెడ్డి గారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రముఖ సినీ నటుడు నారాయణరావు సేవలు చిరస్మరణీయం

- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సినీ రంగానికి కళా రంగానికి దివంగత ప్రముఖ సినీ నటుడు నిర్మాత జీవి నారాయణరావు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన మరణం సినీ రంగానికి తీరని లోటని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణరావు సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా మద్దెల శివకు మార్ మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాల పాటు నారాయణరావు అందించిన నిస్వార్ధమైన సేవలు అటు నాటక రంగానికి కళా రంగానికి ఇటు సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణరావు గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందడాన్ని తనకు సన్నిహితులైన వారి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలుగచేసిందని ఎంతో బాధపడుతూ తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియపరచినట్లుగా చెప్పారు. ఇటీవల తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆదర్శ ఫౌండేషన్ వారు హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో ఘనంగా నిర్వహించిన



కళావేదికలోతెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి అతిరథ మహా రథుల చేతి మీదుగా తాను అభినవ మైటీ మెగాస్టార్ చిరంజీవి అవార్డును, అదే వేదికపై దివంగత నారాయణరావు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకోవడం తాను ఎంతో అదృష్టంగా భావించానని అప్పటినుండి వారితో సాన్నిత్యం ఉదాత్తమైన వారి వ్యక్తిత్వం తనను ఎంతో ఆకర్షించాయని తన ఆరాధ్య నటుడు మెగాస్టార్ చిరంజీవికి అత్యంత సన్నిహితుడిగా నారాయణరావు ఉన్నారని అంతలోనే పరమపదించడం ఎంతో విషాదకరమని ఆచార్య డాక్టర్ మద్దెల ఆవేదన చెందారు. నారాయణరావు ఆకస్మిక మృతికి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ సినీ గాయకులు కలవల రాందాస్, డి.సుధాకర్, పి.సురేందర్, గుండా రమేష్, సల్మాన్ ఖాన్ తోత, రాజేశ్వరరావులతో పాటు హైదరాబాదు నుండి ప్రత్యేకంగా శృతిలయ ఆర్ట్స్ అకాడమీ అధినేత గాన కోకిల ఆమని అక్కయ్య, ఆదర్శ ఫౌండేషన్ అధినేత నిత్య సమాజ సేవకులు కుసుమ భోగరాజ్, నివేదిత ఆర్ట్స్ అకాడమీ అధినేత స్వరకిరిటీసుభాష్ తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

## వరదలో చుట్టూ మొత్తం కొట్టుకుపోతున్నా తట్టుకుని నిలబడ్డ ఆ ఒక్క ఇల్లు



నేపాల్ వరదలకు సంబంధించిన అనేక దృశ్యాలు గుండె బరువెక్కేలా చేస్తున్నాయి. వీటికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారి, నెటిజన్లను షాక్‌కు గురి చేస్తున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వీడియో బయట పడింది. వరద కారణంగా చుట్టూ అంతా కొట్టుకుపోతున్నా.. ఒక్క ఇల్లు మాత్రం మధ్యలో తట్టుకుని నిలబడింది. ఆ ఇంట్లోని వారు కూడా అటు నిస్సహాయంగా.. ఇటు ధైర్యంగా నిలబడి సాయం కోసం ఎదురు చూశారు.
ప్రాణాలు తీసే అంత వరదలోనూ ఇంటిపై నిలబడి గుండె ధైర్యాన్ని చాటుకున్నారు. నేపాల్‌లో బుధవారం ఉదయం ఆకస్మిక వరద సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అనేక మంది గల్లంతు కాగా, ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయి. ఈ వరదలో ఒక ఊరిలో మాత్రం ఒక ఇల్లు అలాగే ఉంది. ఈ ప్రదేశం ఎక్కడో, ఈ ఘటన ఎప్పుడు జరిగిందో కచ్చితంగా తెలియదు. కానీ, వీడియో ప్రకారం.. నేపాల్‌లో ఒక ఊరిని భారీ వరద ముంచెత్తింది. దీంతో అనేక ఇండ్లు, వాహనాలు వంటివి కొట్టుకుపోసాగాయి.
అందులో చిక్కుకున్న వారిని రక్షించడం కూడా సాధ్యం కానంత వేగంగా, భారీ ఎత్తున వరద ముంచెత్తింది. ఈ వరదలో చుట్టూ అన్ని ఇండ్లూ కొట్టుకుపోతున్నా ఒక్క ఇల్లు మాత్రం అలాగే నిలబడి ఉంది. పైగా ఆ ఇంటిలోని వారు డాబా పైకి ఎక్కి సాయం కోసం చూస్తూ ఉన్నారు. వారి కళ్లముందే అంత వరద వస్తున్నా నిలబడి ధైర్యంగా ఆ పరిస్థితిని దాటారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, విశాలజ్యోతి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంలో కమలాపూర్,గొల్లబుద్ధరం, అజంనగర్ , గూడాడ్ పల్లి మరియు నేరేడుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వ హించిన కార్యక్రమాల్లో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోం దన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం



న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయో జనాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో భూపాలపల్లి, ప్రజాప్రతి నిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహి ళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఅడిక్షన్ సెంటర్ కు కూరగాయలు పంపిణీ

**హనుమకొండ, విశాలజ్యోతి:** హనుమకొండ హౌసింగ్ బోర్డు కాలనీ లో గల డీ అడిక్షన్ మరియు రీహాబిలిటేషన్ సెంటర్ లో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ మిత్రుల సహాయంతో ఆల్కహాల్ కు బానిసలైన రోగులకు కూరగాయలు పంపిణీ చేసి,రాఖీ కట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ డీఅడిక్షన్ మరియు రీహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకులు రాము చేస్తున్న సేవలు వెలకట్టలేని, మానసిక రోగులకు మద్యపాన బానిసలకు చాలా ఉపయోగకరమని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడి, ప్రభుత్వం కూడా వీరికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాము, జన్ను రాజమౌళి, నీరటి రాజు,శ్రీనాథ్ లు పాల్గొన్నారు.



PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# బషీర్ బాగ్ అమరవీరుల త్యాగఫలితమే ఉచిత విద్యుత్

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి




**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో పేద, సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి అందుతున్న ఉచిత విద్యుత్ నాటి బషీర్ బాగ్ అమరవీరుల త్యాగ ఫలితమేనని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల 26వ వర్ధంతి సందర్భంగా నేడు తొర్రూరు లోని బస్టాండ్ వద్ద విష్ణువర్ధన్,రామకృష్ణ, బాలస్వామి లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అనుకూల సంస్కరణలు అమలు చేస్తున్న నాటి ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధా నాలపై ప్రజలు మూడు నెలలు దశలవారీగా దీర్ఘకాలిక మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మనో భావాలను కాదని పెట్టుబడిదారుల అనుకూల సంస్కరణలు అమలు చేసిన నాటి ప్రభుత్వం పై తెలుగు ప్రజలు చారిత్రాత్మక పోరాటం నడిపారని అన్నారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ కేంద్రంలోని బిజెపి సామ్రాజ్యవాద, గుత్త పెట్టుబడిదారులకు అనుకూల విధా నాలను ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. ఎంతో ఘనమైన పోరాట చరిత్ర గలిగిన ప్రజలు మొరోసారి ఉద్యమించటానికి సిద్ధం గా ఉన్నారని అన్నారు. పాలకవర్గాలు దీనిని గమనించి తగు పద్ధతిలో ప్రజా అనుకూల పరిపాలన చేయాలని కోరారు. నాడు చార్జీల తగ్గింపు పోరాటం తర్వాత 25 సంవత్స రాలుగా కరెంటు చార్జీలు పెంచడానికి ప్రభు త్వాలు జంకుతున్న విషయాన్ని దృష్టికి తెచ్చా రు. నేడు విద్య, వైద్య,ఉద్యోగం, ఉపాధి హక్కులకై ఢిల్లీలో జెంజీ పోరాటాలు, రైతాం గం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల ఆందోళన లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా కార్మిక హక్కుల పోరాటాలు ఉవ్వెత్తున ఎగసిప డుతున్నాయని అన్నారు. హైదరాబాద్ బషీర్బాగ్ వద్ద 50 వేల మంది ప్రజలపై 2020లో జరిపిన అమానుష కాల్పుల్లో విష్ణువర్ధన్ రామ కృష్ణ బాలస్వామి లతోపాటు వేలాది మంది తీవ్ర గాయాల పాలై అష్ట కష్టాలు అనుభ వించిన నేటికీ ఆ పోరాట స్ఫూర్తి తగ్గలేదని రవి అన్నారు.

ఈ కార్యక్రమంలోసిపిఐ (ఎం ఎల్ )మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంద ంపల్లి వీరన్న, మల్లికంటి వెంకన్న, పుల్ల య్య, బాలు ప్రసాద్ , వెంకన్న, మహే

# క్యాన్సర్ చికిత్సకు ఎంఆర్ఎన్ఏ కొత్త తరహా వ్యాక్సిన్ సైంటిస్టుల విజయం




క్యాన్సర్ చికిత్సలో వ్యక్తిగతీకరించిన వైద్యం దిశగా మరో కీలక ముందడుగు పడింది. మోడెర్నా, మెర్క్ సంస్థలు అభివృద్ధి చేస్తున్న వ్యక్తిగతీకరించిన ఎంఆర్ఎన్ఏ క్యాన్సర్ వ్యాక్సిన్ మెలనోమా రోగులపై నిర్వహించిన ఫేజ్-3 క్లినికల్ ట్రయల్లో కీలక లక్ష్యాలను సాధించింది. ప్రతి రోగి కణితిలో కనిపించే ప్రత్యేక జన్యు మార్పులను గుర్తించి, వాటి ఆధారంగా ప్రత్యేకంగా రూపొందించే ఈ చికిత్స.. భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్స విధా నాన్ని మరింత వ్యక్తిగతీకరించే అవకాశాలను చూపిస్తోంది. తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంటిస్మెరాన్ ఆటోజీన్, వి940 లేదా ఎంఆర్ఎన్ఏ-4157గా పిలిచే ఈ ప్రయోగాత్మక చికిత్సను పూర్తిగా శస్త్రచికిత్స ద్వారా తొలగించిన అధిక ప్రమాద మెలనో మా ఉన్న రోగులపై పరీక్షించారు. ఈ చికి త్సతో పాటు ఇప్పటికే వినియోగంలో ఉన్న పెంబ్రోలిజుమాబ్ అనే ఇమ్యూనోథెరపీని ఇవ్వగా.. పెంబ్రోలిజుమాబ్‌ను మాత్రమే తీసు కున్న వారితో పోలిస్తే క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో మెరుగైన ఫలి తాలు కనిపించాయి. అలాగే క్యాన్సర్ శరీరం లోని ఇతర భాగాలకు వ్యాపించకుండా ఉండే వ్యవధిలోనూ ప్రయోజనం కనిపించింది.

**క్యాన్సర్ కణాలను గుర్తించి దాడి చేసేలా..**

సాధారణంగా ఇన్ఫెక్షన్లను నివారించేందుకు ఇచ్చే వ్యాక్సిన్లకు భిన్నంగా క్యాన్సర్ వ్యాక్సిన్లు చికిత్స కోసం ఉపయోగించే విధానాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. క్యాన్సర్ కణాలను గుర్తించి వాటిపై దాడి చేసేలా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించడం వీటి ప్రధాన ఉద్దేశం. ఈ కొత్త విధానంలో ప్రతి రోగి కణితిని ప్రత్యే కంగా విశ్లేషించి, సాధారణ కణాల్లో కనిపిం చని క్యాన్సర్‌కు సంబంధించిన జన్యు మార్పు లను గుర్తిస్తారు. కణితిలోని కొన్ని జన్యు మార్పుల వల్ల అసాధారణ ప్రొటీన్లు లేదా వాటి చిన్న భాగాలు ఏర్పడతాయి. వీటినే నియోఆంటిజెన్లు అంటారు. ఇవి ఆరోగ్యకరమైన కణాలకు, క్యాన్సర్ కణాలకు మధ్య తేడాను గుర్తించేందుకు రోగనిరోధక వ్యవ స్థకు ఒక రకమైన సంకేతాలుగా పనిచేస్తా యి. వ్యక్తిగతీకరించిన నియోఆంటిజెన్ వ్యాక్సి న్ ఈ ప్రత్యేక లక్ష్యాలను గుర్తించేలా రోగని రోధక కణాలకు శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా నిర్ణయించుకుంటుంది. ఈ చికిత్సలో మొదటి దశ రోగి కణితి నుంచే ప్రారంభమవుతుంది. మెలనోమాను శస్త్రచికిత్స ద్వారా తొలగించిన తర్వాత కణితి జన్యు సమాచారాన్ని విశ్లేష స్తారు. క్యాన్సర్ కణాల్లో ఉండి, సాధారణ లేని జన్యు మార్పులను గుర్తించి, వాటిలో రోగనిరోధక వ్యవస్థకు లక్ష్యాలుగా ఉపయో గపడే నియోఆంటిజెన్లను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ఆ రోగికి ప్రత్యేకంగా సరిపోయే ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్‌ను తయారు చేస్తారు.

**రోగ నిరోధక వ్యవస్థకు నేర్చుకునే శక్తి..**

శరీరంలోకి ఇచ్చిన తర్వాత ఎంఆర్ఎన్ఏ ం కొన్ని నిర్దిష్ట యాంటిజెన్లను తయారు చేయ డానికి అవసరమైన సూచన లను అంది స్తుంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ఆ లక్ష్యా లను గుర్తించడం నేర్చుకుని, వాటిపై దాడి చేసే టీ-కణాల ప్రతిస్పందనను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ విధంగా క్యాన్సర్ కణాలను ప్రత్యేకంగా గుర్తించే రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపించడమే వ్యాక్సిన్ ఉద్దేశం. ఈ వ్యాక్సిన్‌ను పెంబ్రోలి జుమాబ్‌తో కలిపి ఉపయోగిస్తున్నారు. పెం బ్రోలిజుమాబ్ ఒక పీడీ-1 ఇమ్యూన్ చెక్‌పా యింట్ ఇన్హిబిటర్. రోగనిరోధక కణాలు క్యాన్సర్‌పై దాడి చేయకుండా అడ్డుకునే ఒక రకమైన బ్రేక్ ను తొలగించడంలో ఇది సహా యపడుతుంది. అందువల్ల ఈ రెండు చికిత్స లు భిన్నమైన మార్గాల్లో పనిచేస్తాయి. వ్యాక్సిన్ రోగనిరోధక వ్యవస్థకు ఏ క్యాన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకోవాలో నేర్పిస్తే.. పెంబ్రోలిజు మాబ్ వాటిపై దాడి చేయడాన్ని అడ్డుకునే రోగనిరోధక వ్యవస్థ బ్రేక్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ఫేజ్-3 ఇంటర్‌పాత్-001 ట్రయల్‌లో పూర్తిగా శస్త్రచికిత్స ద్వారా తొలగించిన స్టేజ్ 2బి నుంచి 4 వరకు ఉన్న మెలనోమా రోగులు 1,137 మంది పాల్గొ న్నారు. వీరిని రెండు గ్రూపులుగా విభజిం చారు. ఒక గ్రూప్‌కు ఇంటిస్మెరాన్ ఆటోజీ న్‌తో పాటు పెంబ్రోలిజుమాబ్ ఇవ్వగా.. మరో గ్రూప్‌కు పెంబ్రోలిజుమాబ్‌ను మాత్రమే అం దించారు.

**శరీరంలో వ్యాప్తి చెందకుండా..**

ఈ అధ్యయనంలో వ్యాక్సిన్-పెంబ్రోలిజు మాబ్ కలయిక రీకరెన్స్-ఫ్రీ సర్వైవల్ అంటే క్యాన్సర్ తిరిగి కనిపించకుండా ఉండే వ్యవ ధికి సంబంధించిన ప్రధాన లక్ష్యాన్ని సాధిం చింది. అలాగే డిస్టెంట్ మెటాస్టాసిస్-ఫ్రీ సర్వైవల్ అంటే క్యాన్సర్ శరీరంలోని దూర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండే వ్యవధికి సంబంధించిన కీలక ద్వితీయ లక్ష్యాన్ని కూడా సాధించింది. పెంబ్రోలిజుమాబ్‌ను మాత్రమే తీసుకున్న వారితో పోలిస్తే ఈ రెండు అంశా ల్లోనూ గణాంకపరంగా ముఖ్యమైన, వైద్యప రంగా ఉపయోగకరమైన మెరుగుదల కనిపిం చినట్లు సంస్థలు వెల్లడించాయి.

# కస్తూర్బా బాలికల కళాశాలలో రాఖీ వేడుకలు



- తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థినులకు ఉచితంగా డ్రెస్సుల పంపిణీ
- విద్యార్థినులతో కలిసి భోజనం.
- తోడబుట్టువుల ఆప్యాయతను పంచుకున్న సర్పంచ్

**నిజామాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నందిపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల కళాశాలలో శుక్రవారం రాఖీ వేడు కలు ఆత్మీయంగా జరిగాయి. స్థానిక సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో తోడబుట్టువుల మాది రిగా ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థి నులు సర్పంచ్‌కు రాఖీలు కట్టి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళా శాలలో చదువుతున్న 314 మంది విద్యార్థి నులతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడిన సర్పంచ్ వారి విద్యాభ్యాసం, కళాశాలలో అం దుతున్న వసతులు, ఎదుర్కొంటున్న అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన ఆధ్వర్యంలో 20 మంది పేద అనాధ విద్యార్థినులకు ఉచి తంగా డ్రెస్సులను పంపిణీ చేశారు. విద్యా ర్థినులు క్రమశిక్షణతో చదువు కుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకా ంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలి పారు.

**విద్యార్థినులతో కలిసి భోజనం**



రాఖీ వేడుకల అనంతరం సర్పంచ్ విద్యా ర్థినులతో కలిసి భోజనం చేశారు. విద్యా ర్థుల కు అందిస్తున్న మెనూను పరిశీలించ డంతో పాటు భోజనం నాణ్యత, వంటకాల రుచిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం ఆయన ఉపా ధ్యాయులు సిబ్బందితో కలిసి 31 మంది విధు లు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రజాప్రతినిధి తమ మధ్యకు వచ్చి తమతో కలిసి భోజనం చేయడం విద్యార్థినుల్లో ఆనందాన్ని నింపింది.

**మొక్క నాటి పర్యావరణ సందేశం**

కళాశాల ప్రాంగణంలో హెచ్ఎం శాంతికు మారితో కలిసి సర్పంచ్ మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొంటూ.. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపా లని ఎర్రం సిలిండర్ లింగం సూచించారు. కళాశాలలో విద్యార్థినులకు అవసరమైన వసతులు, ఎదురవుతున్న సమస్యలపై సర్పం చ్ ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కా రానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. రాఖీ పండుగ సందర్భంగా తమను తోడబుట్టువుల్లా పలకరించి, ఆత్మీయంగా గడపడంతో పాటు డ్రెస్సులు అందించి, తమ తో కలిసి భోజనం చేసిన సర్పంచ్ ఎర్రం సిలి ండర్ లింగానికి కళాశాల హెచ్ఎం, ఉపా ధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంతికుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



- జిల్లావ్యాప్తంగా పండగ వాతావరణం
- సందడిగా మారిన రాఖీ సెంటర్లు
- పతి ఇంటిలో "రాఖీ" సందడే సందడి
- రక్షాబంధన్ వేడుకలతో మురిసిన జనం

**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా శు క్రవారం "రాఖీ పౌర్ణమి" వేడుకలు ఘనంగా జరి గాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ సెంటర్లు జనంతో సందడిగా కనిపించాయి. ప్రతి ఇంటిలో ఈ వేడుక వల్ల సంతోష వాతావరణం కనిపించింది. ప్రతి కుటుంబం లో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. పండుగ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశా రు. ఉదయం 6 గంటల నుంచే ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నద మ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ, ఇతర దుకాణాలు అమ్మకాలతో రదీగా మారాయి.

# వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు ఎన్ని రకాలు అవి ఏవి రక్షణకు ఏం చేయాలి

ఇంట్లో లేదా పరిసరాల్లో దోమ కనిపిస్తే అది సాధారణ దోమగానే అనిపిస్తుంది. కానీ అన్ని దోమలు ఒకే రకమైన వ్యాధులను వ్యాప్తి చేయవు. కొన్ని దోమలు డెంగ్యూ, చికున్ గున్యా వంటి వైరల్ వ్యాధులకు కారణ మవుతుండగా.. మరికొన్ని మలేరియా, జప నీస్ ఎన్‌సెఫలైటిస్ వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దోమలు ఎప్పుడు కుడతాయి, ఎక్క డ పెరుగుతాయి, వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధుల ముప్పును గణనీ యంగా తగ్గించుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1897లో దోమలే మలేరి యాను వ్యాప్తి చేస్తాయని నిరూపించిన బ్రిటిష్ వైద్యుడి పరిశోధనను గుర్తుచేసుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. ఆ పరిశోధన మలేరియాపై అవగాహనను మార్చడమే కాకుండా.. దోమలు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రధాన వాహకాలుగా ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవడానికి దోహదపడింది. ప్రపం చవ్యాప్తంగా 3,500కు పైగా దోమల జాతు లను గుర్తించారు. అయితే వీటిలో కొద్ది జాతులు మాత్రమే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లు, పరాన్నజీవులు లేదా ఇతర వ్యాధికారకాలను వ్యాప్తి చేస్తాయి. భారత్‌లో ప్రజారోగ్య పరంగా ముఖ్యంగా మూడు రకాల దోమల సమూహాలు కీలకంగా ఉన్నాయి. అవి ఏడిస్, అనోఫిలిస్, క్యూలెక్స్. ఇవి వ్యాప్తి చేసే వ్యాధులతోపాటు.. పెరిగే ప్రదేశాలు, మనుషులను కుట్టే సమయాల్లో కూడా తేడాలు ఉంటాయి

**ఏడిస్ ఈజిప్టై దోమలు..**

భారత్‌లోని నగర ప్రాంతాల్లో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిలో ఏడిస్ ఈజిప్టై దోమలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ దోమలు ఎల్లో ఫీవర్, జికా వంటి వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తున్నాయి. మనుషులు నివసించే ప్రాంతాల్లో సులభంగా జీవించగలగడం ఏడిస్ దోమలను నియంత్రించడం కష్టతరం చేస్తుంది. ఈ దోమలు పెద్ద మొత్తంలో నీరు అవసరం లేకుండానే చిన్నచిన్న నీటి నిల్వల్లో గుడ్లు పెడతాయి. ఇంటి చుట్టుపక్కల ఉన్న పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లు, బకెట్లు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువుల్లో కూడా ఇవి పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ఏడిస్ దోమల నియంత్రణలో ముఖ్యమైన చర్యగా చెబుతారు. ఏడిస్ దోమలకు మరో ప్రత్యేకత ఉంది. ఇవి ప్రధానంగా పగటి సమయంలో మనుషులను కుడతాయి. ముఖ్యంగా ఉదయం వేళల్లో, సూర్యాస్తమయం ముందు వీటి కాటు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల దోమల నుంచి రక్షణ అంటే కేవలం రాత్రి పడుకునే సమయంలో తీసుకునే జాగ్రత్తలకు మాత్రమే పరిమితం కాకూడదు. పగటి సమయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆడ అనోఫిలిస్ దోమ..**

డెంగ్యూ ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల నుంచి 40 కోట్ల వరకు డెంగ్యూ ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉంది. అయితే వీటిలో చాలా ఇన్ఫెక్షన్లు స్వల్ప లక్షణాలతో లేదా ఎలాంటి లక్షణాలు లేకుండానే ఉంటాయి. మలేరియాతో సంబంధం ఉన్న ప్రధాన దోమల సమూహం అనోఫిలిస్. డెంగ్యూ, చికున్‌గున్యా వైరస్‌ల వల్ల వస్తే.. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది. మలేరియా సోకిన ఆడ అనోఫిలిస్ దోమ మనిషిని కుట్టినప్పుడు ఈ పరాన్నజీవి రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది. మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టినప్పుడు దోమలోకి కూడా పరాన్నజీవి చేరుతుంది. అనంతరం ఆ పరాన్నజీవి దోమలో అభివృద్ధి చెంది.. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు వ్యక్తులకు వ్యాపిస్తుంది. భారత్‌లో మలేరియాను వ్యాప్తి చేయగలిగే అనోఫిలిస్ జాతులు అనేకం ఉన్నాయి. వాటిలో అనోఫిలిస్ స్టీఫెన్సీ ముఖ్య మైనది. ఇది పట్టణ ప్రాంతాలకు కూడా అను కూలంగా ఉంటుందని, నగరాల్లో మలేరియా వ్యాప్తితో సంబంధం ఉంటుందని గుర్తించారు.

**క్యూలెక్స్ దోమలు..**

అనోఫిలిస్ దోమలు సాధారణంగా సాయం త్రం నుంచి రాత్రి వరకు ఎక్కువగా కుడతాయి. అందువల్ల మలేరియా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో రాత్రి సమయంలో దోమతెరలను ఉపయోగించడం వంటి రక్షణ చర్యలకు ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా పురుగు మందుతో శుద్ధి చేసిన దోమతెరలు, ఇంటి లోపల పురుగుమందు పిచికారీ వంటి చర్యలు మలేరియా నియంత్రణలో ఉపయో గపడే ముఖ్యమైన మార్గాలుగా ఉన్నాయి. భారత్‌లో మరో ముఖ్యమైన దోమల సమూ హం క్యూలెక్స్. జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాప్తి లో క్యూలెక్స్ దోమలు కీలక పాత్ర పోషి స్తాయి. జపనీస్ ఎన్‌సెఫలైటిస్‌ను కలిగించే వైరస్ మెదడుపై ప్రభావం చూపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో చాలా మందికి ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే కొద్దిమందిలో తీవ్రమైన వ్యాధి, ముఖ్యంగా మెదడు వాపు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల శాశ్వత నాడీ సంబంధిత సమస్యలు లేదా మరణం సంభవించే ప్రమాదం కూడా ఉంటుంది. క్యూలెక్స్ దోమలు లింఫాటిక్ ఫైలేరియాసిస్ వ్యాప్తిలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. ఇది పరాన్నజీవి వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. దీర్ఘకాలంలో శరీరంలోని కొన్ని భాగాల్లో తీవ్రమైన వాపు, వైకల్యం వంటి సమస్యలకు దారితీస్తుంది. క్యూలెక్స్ దోమలు సాధారణంగా సాయంత్రం, రాత్రి సమయంలో ఎక్కువగా చురుకుగా ఉంటాయి.

**అన్ని దోమలకు వ్యాధులు రావు..**

అయితే ఒక దోమ అంటే ఒకే వ్యాధి అని కచ్చితంగా చెప్పలేం. ఏడిస్ అంటే డెంగ్యూ, అనోఫిలిస్ అంటే మలేరియా, క్యూలెక్స్ అంటే జపనీస్ ఎన్‌సెఫలైటిస్ అని సరళంగా విభజించడం సరైనది కాదు. ఒకే దోమల సమూహంలో అనేక జాతులు ఉంటాయి. ఒక నిర్దిష్ట వ్యాధికారకాన్ని వ్యాప్తి చేసే సామర్థ్యం దోమ జాతి, ప్రాంతం, పర్యావరణ పరిస్థితులు, అలాగే ఆ దోమకు ఆ వ్యాధికారకం సోకిందా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. అలాగే దోమ కుట్టిందంటే తప్పనిసరిగా వ్యాధి సోకుతుందని అర్థం కాదు.

శనివారం,
ఆగస్టు 29 2026
PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# రాఖీ రోజే దారుణం పండుగకు ఇంటికొచ్చిన యువకుడిని కొట్టి చంపేశారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** రాఖీ పండుగ కోసం ఇంటికి వచ్చిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో.. మణుగూరు కాందర్(వీఖ) గ్రూప్‌లోని 30 మంది మూకుమ్మడిగా దాడి చేసి అతడిని పొట్టనబెట్టుకున్నారు. పండుగ పూట జరిగిన ఈ దుర్ఘటనలో శివ అనే ఇంటీరియర్ డిజైనర్ ప్రాణాలు కోల్పోయాడు. రాఖీ రోజునే చనిపోయిన తన సోదరుడికి కన్నీళ్లతో చివరి రాఖీ కట్టింది సోదరి.


హైదరాబాద్‌లో ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్న శివ(28).. రాఖీ పండుగ సందర్భంగా సొంత గ్రామమైన మణుగూరుకు వచ్చాడు. తన వద్ద పనిచేసే సతీష్ అనే కార్మికుడి సోదరిని స్థానిక యువకులు కొందరు వేధిస్తుండడంతో గతంలో ఆ గ్యాంగ్‌ను శివ హెచ్చరించాడు. ఆ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఆ గ్యాంగ్.. శుక్రవారం మాట్లాడుదామని శివను ఏరియా స్టోర్ గ్రౌండ్స్‌కు పిలిచి.. పక్కా ప్లాన్‌తో హత్య చేసింది. గతంలో తమను హెచ్చరించిన శివను అంతమొందించాలని గ్యాంగ్ హెడ్ రమ్మీ, అతని అనుచరులు అతడి హత్యకు పథకం వేశారు. రాఖీ కోసం శుక్రవారం స్వగ్రామం వచ్చిన శివను.. మాట్లాడుతామని రియా స్పోర్ట్స్ గ్రౌండ్‌కు తీసుకెళ్లారు. కాసేపట్లోనే అక్కడికి మణుగూరు కాందర్ గ్రూప్‌లోని 30 మంది చేరుకొని శివపై మూకుమ్మడిగా దాడి చేశారు. పిడిగుద్దులు గుద్దుతూ విచక్షణారహితంగా ఎంకే గ్యాంగ్ దాడి చేయడంతో ఊపిరితిత్తులు పగిలిపోయి, పక్కటెముకలు విరిగిపోయి శివ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. శివను కాపాడేందుకు ప్రయత్నించిన ఉదయ్ కుమార్ అనే యువకుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. శివ హత్య కేసులో ఏడుగురిపై దీచీూ సెక్షన్ 182(2), 103(2), 115(2), 190తో పాటు ఇతర కేసు నమోదు చేసిన పోలీసులు పరారైన వారి కోసం గాలిస్తున్నారు. గ్రామంలో మణుగూరులో వీఖ గ్యాంగ్ నిత్యం అరాచకాలు చేస్తున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఈ గ్రూప్ సభ్యులు ఊర్లో నిత్యం వివాదాలు సృష్టించి ప్రజలను కొడుతూ హింసిస్తారని, 80 మంది ఉండే ఈ గ్రూప్‌పై చర్యలు తీసుకోవాలని శివ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సర్ నోటీసు కారణమిదే



తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు 'సర్' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అధికారులు నోటీసులు ఇచ్చారు. సర్ ఫామ్‌లో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడడంతో బీఎల్వో ఆయనకు నోటీసులు పంపారు. ఓటరు జాబితాలో తండ్రి పేరు సవరణకు తగిన పత్రాలను సమర్పించాలని బీఎల్వో కోరారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడమంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుక్రవారం 'సర్' అధికారులు నోటీసులు ఇచ్చారు. ఓటరు జాబితాలో మంత్రి తండ్రి పేరు తప్పుగా పడినందున సవరణకు అవసరమైన పత్రాలు సమర్పించాలని బీఎల్వో ఆ నోటీసుల్లో తెలిపారు అనంతరం.. మంత్రి తన తండ్రి పేరు సవరణకు అవసరమైన పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అయిన పొన్నం ప్రభాకర్ తండ్రి పేరు పొన్నం సత్తయ్య గౌడ్. ఆయనను పొన్నం సత్తయ్య అని కూడా పిలిచేవారు.

# 'రాఖీ స్పెషల్' పేరుతో దోపిడీ ఉదయం రూ॥60 ఉన్న టికెట్ మధ్యాహ్నానికి 80




**నాగర్‌కర్నూల్ :**రాఖీ పండుగ వేళ ఆర్టీసీ బస్సుల్లో చార్జీల పెంపుపై ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రాఖీ స్పెషల్' పేరుతో సర్వీసులు నడపడం సంతోషకరమే అయినా.. గా చార్జీల పెంచడం దారుణమని జనం వాపోతున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నానికే ఛార్జీపై రూ.20 అధికంగా వసూలు చేయ డాన్ని ప్రయాణికులు న్నారు. నాగర్‌కర్నూల్--మహబూబ్‌నగర్ పల్లె వెలుగు బస్సులో అకస్మాత్తుగా చార్జీల పెంపు అందుకు నిదర్శనం.స్థానిక ఈవెంట్ టిక్కెట్లను బుక్ చేయడర్‌రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికులను దోపిడీ చేస్తోంది ఆర్టీసీ. స్పెషల్ సర్వీస్‌లు ఏమోగానీ.. గంటల వ్యవధిలో ఛార్జిల పెంపుతో ఇదెక్కడి అన్యాయం అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లె వెలుగు బస్సులో శుక్రవా రం ఉదయం రూ.60 ఉన్న చార్జీ.. రూ.80కి పెంచారు. ముందస్తు సమాచారం లేకుండా పండుగ రోజున చార్జీలు పెంచడంపై ప్రయాణికుల మండిపడ్డారు.మరోవైపు టికెట్ ధర రూ.60 అనుకొని బస్సెక్కిన హాస్టల్ విద్యార్థులు చార్జీలు సరిపోక ఇబ్బందులు పడ్డారు. కొంతమంది విద్యార్థులు అదనపు రూ.20 చెల్లించలేక మార్గమధ్యలోనే బస్సు దిగి నడుచుకుంటూ వెళ్లారు. 'పల్లె వెలుగు, ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు తగిలించి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారం'టూ ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యంపై

చార్జీల పెంపుపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఉదయం నుంచి మధ్యాహ్నానికే రూ.20 పెంచడంపై నాగంకర్నూల్ డిపోపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల డిమాండ్ చేశారు.

# కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు



బీఆర్‌ఎస్ అధినేత కేసీఆంకు బీఆర్‌ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టారు. రాఖీ పండుగను పునస్కరించుకొని శుక్రవారం ఎర్రవల్లిలోని నివాసంలో గులాబీ అధినేతకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు రాఖీలు కట్టారు. అనంతరం వారికి కానుకలు అందజేశారు కేసీఆర్. ఆపై ఉమ, సునీతలు ఆయన దీవెనలు తీసుకున్నారు. కేసీఆర్ శోభ దంపతులు ఉమ, సునీతను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి బీఆర్‌ఎస్ మహిళా నేతలు తరలివెళ్లారు. తమ అభిమాన నాయకుడు, పార్టీ అధినేత.. పెద్దన్నలాంటి కేసీఆర్‌కు తుల ఉమ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారికి కానుకలు అందించిన కేసీఆర్ దంపతులు.. ఇద్దరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# నేరాలపై లోతైన విశ్లేషణతోనే కట్టడి పోలీసులు ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ పాటించాలి డీజీపీ సీవీ ఆనంద్




**హైదరాబాద్:** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించాలని డీజీపీ సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం మూలంగా గతంలో 70--80 శాతంగా ఉన్న సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు.క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని అన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**రాష్ట్రంలో 7.15% పెరిగిన నేరాలు**

రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగింది. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగింది. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. మూడేళ్లలో 46.10 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే తీవ్ర నేరాలు గణనీయంగా తగ్గాయి. 2024-25లో 7,019 కేసులు నమోదుకాగా.. 2025-26లో 6,294కు తగ్గాయి. ఏడాది వ్యవధిలో 10.33 శాతం తగ్గుదల నమోదైంది. లక్ష జనాభాకు నేరాల రేటు 11.21 నుంచి 10.88కు తగ్గింది. తీవ్ర నేరాలు తగ్గుతున్నప్పటికీ సాధారణ నేరాలు (నాన్-గ్రేవ్) మాత్రం పెరుగుతున్నాయి. 2023-24లో 2,59,201గా ఉన్న కేసులు 2025-26లో 2,78,069కు చేరాయి. మూడేళ్లలో 7.28 శాతం పెరుగుదల నమోదైంది. మెదక్, సంగారెడ్డి, నల్గొండ, నారాయణపేట జిల్లాల్లోనూ సాధారణ నేరాలు పెరిగాయి.

**మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా**

రాష్ట్రంలో నార్కోటిక్ కేసుల పెరుగుదల పోలీస్ శాఖకు ప్రధాన సవాలుగా మారుతోంది. 2023-24లో 2,026 కేసులు ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 3.68 నుంచి 5.12కు పెరిగింది. కమిషనరేట్లలో సైబరాబాద్‌లో 266 నుంచి 508కు చేరి 90.98 శాతం పెరుగుదల నమోదైంది. 2024-25లో 31,593గా ఉన్న మహిళలు, చిన్నారులపై నేరాలు 2025-26లో 31,108కు తగ్గాయి. ఏడాదిలో 1.54 శాతం క్షీణత నమోదైంది. అయితే 2023-24తో పోలిస్తే 3.81 శాతం ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ట్రాఫిక్ నేరాలు కూడా వరుసగా పెరుగుతున్నాయి. 2023-24లో 29,130 కేసులు ఉండగా.. 2025-26లో 31,891కు చేరాయి. మూడేళ్లలో 9.48 శాతం పెరిగాయి.

**సైబర్, ఆర్థిక నేరాల్లో ఊరట**

సైబర్ నేరాలు 2024-25తో పోలిస్తే 2025-26లో 13.29 శాతం తగ్గాయి. ఆర్థిక నేరాల్లోనూ 13.28 శాతం తగ్గుదల నమోదైంది.

ఈ రెండు విభాగాల్లో మూడేళ్ల కాలానికి తగ్గుదల కనిపించడం సానుకూల పరిణామంగా పోలీస్ శాఖ భావిస్తోంది. మొత్తంగా రాష్ట్ర నేరాల సరళిని పరిశీలిస్తే.. తీవ్ర నేరాలు, సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలు, సాధారణ నేరాలు, ట్రాఫిక్ నేరాల్లో పెరుగుదల నమోదైంది.

# ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీసెలవుపై వెళ్లిన వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



**గద్వాల :** ఎలాంటి సమాచారం లేకుండా వైద్య సిబ్బంది సెలవులపై వెళ్లడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం ఆలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు

ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పని చేస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో రోగులు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ సరైన వైద్య సేవలు అందించకుండా కర్నూల్‌కు,ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలన్నారు.ల్యాబ్ ను తనిఖీ చేసి ప్రతిరోజు వివిధ రకాల పరీక్షలను పక్కాగా చేస్తూ రోగులకు రిపోర్టును సకాలంలో అందజేయాలని ఆదేశించారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో రాఖీ పండుగ సందడి



**సిద్దిపేట:** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అక్కాచెల్లెమ్మలు ఆత్మీయంగా రాఖీ కట్టారు. ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సోదరీమణుల ప్రేమ, ఆప్యాయత నాకు ఎప్పటికీ ప్రత్యేకం. తెలంగాణలో ప్రతి సోదరి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# కార్మికుల సమస్యలపై యాజమాన్యం సానుకూలం

**గోదావరిఖని:** సింగరేణిలోని కార్మికుల సమస్యలపై యాజ మాన్యం స్పందించిందని, సమ్మె నోటీసులోని 24సమస్యలపై యాజమాన్యంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయని గుర్తింపు సంఘం ఏఐటీ యూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 31 సమస్యలపై యాజ మాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వగా, అందులో 24 డిమాండ్లను యాజమాన్యం పరిష్క రించిందని, మిగిలిన డిమాండ్లపై త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో జూన్ 8న యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వగా పలు మార్లు చర్చల అనంతరం 24డిమాండ్లపై ఒప్పందం జరిగిందన్నారు. ఇందులో ప్రధా నంగా పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యం భరించేందుకు అంగీకరించిందన్నారు. సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20లక్షలు, ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహిస్తామని చెప్పిందన్నారు. 2025-26 వాస్తవ లాభాలను ప్రకటించి దసరా పండుగకు కార్మికులకు లాభాల వాటా పంపిణీ చేస్తామని తెలిపిందన్నారు. ట్రాన్స్‌ఫర్‌లలో మూడు సంవత్సరాల నిబంధ నను తొలగించిందని, సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వడానికి, మారుపేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ వేయడానికి అంగీకరించిందన్నారు. హైదరా బాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సింగరేణి ఒప్పుకున్న దని, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేసేందుకు, దిగిపోయిన కార్మికులకు వారం రోజుల చికిత్స కల్పించేందుకు, సింగరేణి విద్యా సంస్థల్లో సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెట్టేందుకు యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. భద్రత సామాగ్రి సకాలంలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పిందని, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బొగ్గు గని కార్మికులకు 9శాతం హెచ్‌ఆర్ఏను ఇస్తామని ఒప్పుకుందన్నారు. డిస్మిస్ కార్మికుల పెండింగ్ కేసుల పరిష్కారం, మైనింగ్ స్టాఫ్‌కు సుటబుల్ జాబ్, కాంట్రాక్టు కార్మికులందరికి ఈఎస్ఐ వైద్యం, డిపెండెంట్ ఉద్యోగాల పెండింగ్అంగీకరించిందన్నారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.